# పేను - నల్లి - రాజుగారు



పాత్రత ఎరిగి దానం చెయ్యాలి అన్న మాటకి ఈ కథ చక్కని ఉదాహరణ పిల్లలూ. అనగనగా మందవిసర్పిణి అని పేరు కల ఒక పేను ఉండేది. అది ఒక రాజు గారి పానుపుని ఆశ్రయించి పగటిపూట పరుపు కిందో, దిండు కిందో దాక్కుని నెమ్మదిగా రాజుగారు రాత్రిపూట పడుకునే సమయానికి బయటికి వచ్చి, రాజు గారు గాఢనిద్రలోకి వెళ్ళాక నెమ్మదిగా ఆయన గడ్డంలోకి దూరి నొప్పితెలియకుండా రక్తం తాగి కడుపు నింపుకుని వెళ్ళిపోయేది.

చాలా యేళ్ళు గడిచిపోయాయి. ఇలా ఉండగా ఒక సారి ఆ మంచం మీదకి డిండిమము అని పేరు కల నల్లి వచ్చింది. దానిని చూసి మందవిసర్పిణి "అసలు నువ్వు ఎవరు, ఎక్కడినుంచి ఇక్కడికి వచ్చావు" అని అడిగింది.

అప్పుడు డిండిమము "మిత్రమా ఇది నీ ఇల్లు అని తెలిసే వచ్చాను , ఇప్పటివరకు నేను పేద వాళ్ళ ఇళ్ళల్లో ఉండి వారి రక్తం తాగి బతికాను. కాని రాజు గారి రక్తం చాలా రుచిగా ఉంటుంది అని విన్నాను. కాబట్టి నన్ను నీ స్నేహితురాలిగా భావించి కొద్ది రోజులు ఆశ్రయం ఇవ్వు" అని అడిగింది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అమాయకురాలు అయిన మన పేను "సరే నువ్వు ఇక్కడ ఉండవచ్చు కాని, ఒక్క సంగతి గుర్తు పెట్టుకుని ఉండు. నువ్వు రాజు గారు గాఢ నిద్రపోయిన తరువాతనే ఆయన రక్తం తాగాలి, లేకపోతే మన ఇద్దరికీ ముప్పు" అని చెప్పి పేనుని తన ఇల్లు అయిన మంచం మీద ఉండనిచ్చింది.

కాని డిండిమము అల్పబుద్ధి కల నల్లి. రోజు ఈ పేనుతో పాటు నేను వెళ్ళి రక్తం తాగటం ఏమిటి ? నా స్వంతంగా వెళ్ళి రాజు గారి రక్తం తాగి రావాలి అని రోజూ అనుకుంటూ ఉండేది. ఒకరోజు రాజుగారు ఇంకా నిద్రపోకుండానే ఆయన పరుపు మీదకి పాకి, నడ్డి కింద చేరి పుటుక్కున ఆయనని కుట్టింది.

మెళకువగా ఉన్న రాజుగారు వెంటనే భటులని పిలచి పక్క దులిపి అసలు అక్కడ ఏముందో చూడమని ఆజ్ఞాపించారు. భటులు లాంతరు తెచ్చి చూసే లోపల నల్లి చక చకా మంచం కింద దాక్కుంది. కానీ ఇది అంతా తెలియని మన పేను, దిండు కింద ఉండటంతో భటులు దానిని చూసి, రాజు గారి నిద్రాభంగానికి కారణం ఈ పేను అని నిశ్చయించి మందవిసర్పిణిని చంపేసారు.

**చూశారా పిల్లలూ మరి అల్పబుద్ధి వాడికి, ఆకతాయికి ఉపకారం చెయ్యడం మంచిది కాదు. అలా చేస్తే అది మనకే ప్రాణాంతకమవుతుంది**

Keywords: Telugu Sahityam, Telugu lo chinna pillala kathalu, bala sahityam, penu raju nalli katha, neeti kathalu, telugu lo bala saahityam

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com